


నెలనెలా అభిమానుల, శ్రేయోభిలాషుల ప్రతిస్పందన..

నవంబర్ సంచికలో ప్రచురించిన బహుమతిపొందిన కథ 'ఛాయా-మోహం' ఎత్తుగడలో ఉన్నంత బిగువు చివరి వరకూ సాగలేదు. అనవసరమైన మలుపులు చాలా వున్నాయి. కొంచెం డ్రమెటైజేషన్ ఎక్కువైంది.

ఎస్.వి. రమణమూర్తి
గ్రాండ్ రాపిడ్స్. మిషిగన్

'ఛాయా-మోహం' కథలో అమెరికా జీవితాన్ని ప్రతిబింబించిన తీరు అంత సమంజసంగా లేదు. మరీ పాత కాలం కథలా వుంది..

ఆర్. జానకీ దేవి
ఈస్ట్ హార్ట్‌ఫోర్డ్ - కనెక్టికట్

'ఛాయా-మోహం' కథ చాలా నచ్చింది. హ్యూమన్ ఎమోషన్స్ నీ, కొన్ని మనస్తత్వాలనీ చక్కగా చిత్రించారు.

బొబ్బా రమాదేవి
విశాఖపట్నం

అమెరికా అనుభవాలతో వేమూరి వెంకటేశ్వర రావుగారు, మేము చూడలేకపోయిన సంఘటనల్ని కళ్ళకు కట్టినట్లు చూపిస్తున్నారు. ఎప్పుడు 'ఇంక ఐపోయింది' అంటారేమోనని భయంగా వుంది. దయచేసి వీలైనన్ని ఎక్కువభాగాలు ఇంకా అందించమని మా కోరిక.

చంద్రభాను

విల్లింగ్టన్, డిలావేర్

ఆర్టిస్ట్ చంద్ర గారికి మేము ఏకలవ్య శిష్యులం.. మా గురువుగారి గురించి ఎక్కడా తెలీని విషయాలు చదివి చాలా ఆనందించాము. వారి కుంచె నుంచీ మరిన్ని అద్భుతమైన చిత్రాలు రావాలని ఆశిస్తున్నాం.

బాబు, శాయి, రఘు

పెంతర్ఘాస్ట్ రోడ్, సికింద్రాబాదు

ఏ మాత్రం ఆసక్తి సడలకుండా 'చూపులు కలిసిన శుభవేళ' 'మావూరంటే నాకిష్టం' శీర్షికలు మీరు నిర్వహిస్తున్న తీరు బావుంది. కంగ్రాట్యులేషన్స్..

ఎస్.ఎస్. రవి శంకర్

ఎడిసన్, న్యూజెర్సీ

మా వూరు రాజమండ్రి గురించి చదివి మళ్ళీ ఒకసారి వెంటనే ఆ పరిసరాలు చూడాలనిపించింది. క్రిస్టమస్ శెలవులకు వెంటనే ఫ్లైట్ టికెట్ బుక్ చేసుకున్నాం.

మైనేని రఘు కుమార్, నందిని

జాక్సన్ విల్లీ, ఫ్లోరిడా

కథలూ, కవితలూ, శీర్షికలూ, పాఠకుల అనుభవాలు, సిలికానాంధ్ర విశేషాలూ, వీడియోలూ, ఆడియోలూ...ఇంత చక్కటి మిశ్రమాన్ని అందిస్తున్న మీ నిర్వాహక వర్గానికి అభినందనలు.

ఎస్.హెచ్. హుస్సేన్

సౌదీ అరేబియా

మనకబుర్లు చదువుతుంటే మీ ఆర్గనైజేషన్ కార్యక్రమాల మీద మీకుగల అంకితభావం, నిబద్ధత అర్థమౌతున్నాయి. ఇంత కమ్మిట్‌మెంట్ ఉన్న కార్యకర్తలు ఉండబట్టే మీ సిలికానాంధ్ర ఇంత చక్కటి కార్యక్రమాలు అందించగలుగుతోందని తెలుస్తోంది.

రుద్రవరం బంకింబాబు

మినియాపోలిస్, మిన్నిసోటా

జనవరి సంచిక ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నాం..మీరు ప్రకటించిన కొత్త శీర్షికలన్నీ ఎంతో ఆసక్తికరంగా వున్నాయి. నో డౌట్..రెండేళ్ళుగా సుజనరంజనిని ఈ స్థాయికి తీసుకొచ్చిన మీరు జనవరి సంచికని మరింత సర్వాంగ సుందరంగా మా కందివ్వగలరు.

అన్నపురెడ్డి శంకర రావు

హైదరాబాదు